సంపుటి :02 సంచిక :94 పేజీలు :05

వెల ₹5

# అక్షర దర్బార్

www.aksharadarbar.com

Voice of the people

బుధవారం 28, మే 2025

ఉష్ణోగ్రతలు

కనిష్టం : 27

గరిష్టం : 32

## సరస్వతి పుష్కరాలు సక్సెస్

అన్ని శాఖల సమన్వయంతో విజయవంతం

జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

04



## పశ్చిమలో మరో మణిహారం

- ఎడ్యుకేషన్ హబ్ గా వెస్ట్
- రూ.200 కోట్లతో ఇంటిగ్రేటెడ్ పాఠశాల
- జీఓ విడుదల చేసిన ప్రభుత్వం
- వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని వెల్లడి
- సీఎం, డిప్యూటీ సీఎం చిత్ర పటాలకు క్షీరాభిషేకం

02





# బీఆర్ఎస్‌లో ఏం జరుగుతోంది?

### కాళేశ్వరం కుంగుబాటుపై కేసీఆర్, హరీశ్ కు నోటీసులు

ఉద్యమ పార్టీగా పేరున్న భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) ప్రాభవం మసకబారుతున్నదా? గులాబీ కోట బీటలు వారుతున్నదా? అంతర్గత ముసలం పుట్టి.. పుట్టి మునగబోతున్నదా? గులాబీ దళపతి, తన తండ్రి కేసీఆర్‌కు కుమార్తె కవిత సంధించిన లేఖాస్త్రం వట్టి డెవర్షన్ రాజకీయమేనా? మొన్నటికి మొన్న కవిత సింగరేణిలో జాగృతి కుంపటి రాజేసినా కేసీఆర్ కావాలనే మౌనం వహిస్తున్నారా? అసలేం జరుగుతోంది.. మరోవైపు కాళేశ్వరం ప్రాజెక్ట్ కుంగుబాటు విషయంలో కేసీఆర్‌తో సహ నాటి మంత్రి హరీశ్‌రావు ఇప్పటికే నోటీసులు అందుకున్నారు. ఈ నేపథ్యంలో కేసీఆర్, హరీశ్ అసలు విచారణకు హాజరవుతారా? అనేది సస్పెన్స్‌గా మారింది. ఇంకోవైపు కేటీఆర్‌కు పాత కేసు విషయంలో తాఖీదులు అందాయి. ఇన్ని పరిణామాలు జరుగుతుంటే పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అమెరికాయానం దేనికి సంకేతం? అసలు పార్టీలో ఏం జరుగుతోంది? – అక్షర దర్బార్, ప్రధాన ప్రతినిధి

05




- ట్రాక్టర్లతో వాగుల నుంచి దర్జాగా ఇసుక అక్రమ రవాణా
- తాజాగా మొగుళ్లపల్లి మండల అధికారులకు పట్టుబడిన ఆయన ట్రాక్టర్
- ట్రాక్టర్ ను పోలీసులకు అప్పగించిన రెవెన్యూ అధికారులు
- చర్యలపై చర్చనీయాంశమైన అధికారుల తీరు
- వ్యవసాయ పనులు చేయాల్సిన ట్రాక్టర్ తో ఇసుక అక్రమ రవాణా?

## ప్రభుత్వ టీచర్ ఇసుక బిజినెస్

02

అక్షరదర్బార్, హనుమకొండ : ప్రభుత్వ టీచర్లు కొందరు విధి నిర్వహణలో చిత్తశుద్ధి కనపరచడం లేదు. అదనపు ఆదాయం కోసం బిజినెస్ ల్లో అడుగు పెడుతున్నారు. కొందరు రియల్టర్లుగా రియల్ ఎస్టేట్, మరి కొందరు బిల్డర్స్ గా నిర్మాణ రంగంలో కొన సాగుతుండగా ఇంకొందరు ఫైనాన్స్, చిట్స్ వ్యాపారం నిర్వహిస్తున్నారు. ఇవి చాలవన్నట్లు కొందరు ప్రభుత్వ టీచర్లు మాఫియా అవతారం ఎత్తుతున్నారు. ఈ క్రమంలో మైనింగ్ అక్రమ రవాణా వంటి బిజినెస్ చేస్తున్నారు. తాజాగా భూపాలపల్లి జిల్లా మొగళ్లపల్లి మండలంలో వాగు నుంచి ఇసుకను అక్రమంగా రవాణా చేస్తున్న ఓ ప్రభుత్వ టీచర్ ట్రాక్టర్ ను పట్టుకున్నట్లు రెవెన్యూ అధికారులు ప్రకటించారు. అయితే సదరు ప్రభుత్వ టీచర్ పై చర్యలకు అధికారులు ఉపక్రమించకపోవడం తీవ్ర విమర్శలకు తావిస్తోంది.

## మూగజీవాల చీకటి దందా!




- కాటారంలో అర్ధరాత్రి పట్టుకున్న పోలీసులు
- సుమారు 30 పశువులు ఉన్నట్లు సమాచారం
- రాంపూర్‌లోని గోశాలకు పశువుల తరలింపు
- అక్రమ పశువుల రవాణా చేస్తే కఠిన చర్యలు

02

కాటారం, మహాముత్తారం మండలాల్లో మూగ జీవాల చీకటి దందా యథేచ్ఛగా సాగుతోంది. కొందరు కేటుగాళ్లు మూగజీవాలను కబేళాలకు తరలిస్తూ సొమ్ముచేసుకుంటున్నారు. సంతల ముసుగులో అక్రమార్కులు మూగజీవాలను కొనుగోలు చేసి కంటైనర్లలో తరలిస్తున్నారు. ఎలాంటి పర్మిషన్లు లేకుండా రాత్రికి రాత్రే తరలిస్తూ వాటి మాంసంతో వ్యాపారం చేస్తున్నట్లుగా తెలుస్తోంది. ఈ తతంగం తెలంగాణ రాష్ట్ర సరిహద్దు రాష్ట్రాలైన మహారాష్ట్ర,ఛతీస్‌ఘడ్ రాష్ట్రాల్లో తరుచూ జరుగుతుండగా మహాముత్తారం మండలంల రెడ్డిపల్లి లో ఈ దందా పాకింది. దీంతో కాటారం పోలీసులు అప్రమత్తం కావడంతో అక్రమార్కుల చీకటి అక్రమ పశువుల ముఠా గుట్టురట్టు అయిన ఘటన బుధవారం తెల్లవారుజామున చోటుచేసుకుంది. -అక్షర దర్బార్, కాటారం

# నిర్లక్ష్యంపై మేయర్ ఆగ్రహం

- 28, 29 డివిజన్లలో క్షేత్ర స్థాయి పరిశీలన
- శానిటేషన్, ఇంజనీరింగ్, టౌన్ ప్లానింగ్, డీఆర్ ఎఫ్ సమన్వయంతో పని చేయాలని ఆదేశాలు

అక్షరదర్బార్, వరంగల్: వరంగల్ పోతన రోడ్డు ప్రాంతంలో స్మార్ట్ సిటీ పనులు చేపట్టి మట్టి కుప్పలు తొలగించకుండ నిర్లక్ష్యం వహించిన కాంట్రాక్టర్ పై నగర మేయర్ గుండు సుధారాణి ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం నగర మేయర్ తాను ప్రాతినిధ్యం వహిస్తున్న 29వ డివిజన్ లోని పోతన రోడ్ తో పాటు 28వ డివిజన్ లోని సుశీల్ గార్డెన్ జంక్షన్ నుంచి రామన్నపేట, బీట్ బజార్ నుంచి 12 మోరీలు, రఘునాథ కాలనీ డ్రైన్, బట్టల బజార్, ఫ్లై ఓవర్ బ్రిడ్జి, వెంకటేశ్వర స్వామి ఆలయం వెనుక వైపున గల డ్రైన్ లు తదితర ప్రాంతాల్లో ఇంజనీరింగ్, శానిటేషన్, టౌన్ ప్లానింగ్ అధికారులతో కలిసి క్షేత్ర స్థాయిలో పర్యటించి సమర్ధవంతంగా చేపట్టుటకు మేయర్ అధికారులకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ పోతన నగర్ ప్రాంతంలో నిర్మాణ పనులను చేపట్టి మట్టికుప్పలను అలాగే వదిలి వేయడం వల్ల భారీ వర్షాలు కురిసే క్రమంలో లోతట్టు ప్రాంతాలు ముంపునకు గురయ్యే అవకాశం ఉన్నందున అట్టి కుప్పలను వెంటనే తొలగించాలని ఆదేశించారు. దుకాణదారులు డ్రైన్ లలో ప్లాస్టిక్ వ్యర్థాలను వేయకుండా నియంత్రించాలని, ప్రధాన నాలాల్లో మూడు రోజుల్లోగా పూడిక తీత పూర్తి చేయాలని, కార్యక్రమంలో సీఎంహెచ్ఓ డా రాజారెడ్డి, ఇంచార్జి ఎస్ ఈ శ్రీనివాస్, ఈఈ రవి కుమార్, టీపీఎస్ లు యెర్షాద్, శ్రీకాంత్, ఏఈలు రాగి శ్రీకాంత్, మొజామిల్ హబీబ్, సానిటరీ సూపర్ వైజర్ భాస్కర్, శానిటరీ ఇన్ స్పెక్టర్ శ్యామ్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.





# ప్రభుత్వ టీచర్ ఇసుక బిజినెస్

- ట్రాక్టర్లతో వాగుల నుంచి దర్జాగా ఇసుక అక్రమ రవాణా
- తాజాగా మొగుళ్లపల్లి మండల అధికారులకు పట్టుబడిన ఆయన ట్రాక్టర్
- ట్రాక్టర్ ను పోలీసులకు అప్పగించిన రెవెన్యూ అధికారులు
- చర్యలపై చర్చనీయాంశమైన అధికారుల తీరు
- వ్యవసాయ పనులు చేయాల్సిన ట్రాక్టర్ తో ఇసుక అక్రమ రవాణా?



అక్షరదర్బార్, హనుమకొండ : ప్రభుత్వ టీచర్లు కొందరు విధి నిర్వహణలో చిత్తశుద్ధి కనపరచడం లేదు. అదనపు ఆదాయం కోసం బిజినెస్ ల్లో అడుగు పెడుతున్నారు. కొందరు రియల్టర్లుగా రియల్ ఎస్టేట్, మరి కొందరు బిల్డర్స్ గా నిర్మాణ రంగంలో కొనసాగుతుండగా ఇంకొందరు ఫైనాన్స్, చిట్స్ వ్యాపారం నిర్వహిస్తున్నారు. ఇవి చాలవన్నట్లు కొందరు ప్రభుత్వ టీచర్లు మాఫియా అవతారం ఎత్తుతున్నారు. ఈ క్రమంలో మైనింగ్ అక్రమ రవాణా వంటి బిజినెస్ చేస్తున్నారు. తాజాగా భూపాలపల్లి జిల్లా మొగళ్లపల్లి మండలంలో వాగు నుంచి ఇసుకను అక్రమంగా రవాణా చేస్తున్న ఓ ప్రభుత్వ టీచర్ ట్రాక్టర్ ను పట్టుకున్నట్లు రెవెన్యూ అధికారులు ప్రకటించారు. అయితే సదరు ప్రభుత్వ టీచర్ పై చర్యలకు అధికారులు ఉపక్రమించకపోవడం తీవ్ర విమర్శలకు తావిస్తోంది.

**- ఏం జరిగిందంటే**

ఇసుక అక్రమ రవాణా అడ్డుకోవాలని ప్రభుత్వం అధికార యంత్రాంగానికి స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. దీంతో రెవెన్యూ, పోలీస్, ఇతర శాఖల అధికారులు ఇసుక అక్రమ రవాణాపై గట్టి నిఘా పెట్టారు. ఈ క్రమంలో గత ఆదివారం మొగుళ్లపల్లి మండలం వేములపల్లి వాగు నుంచి ఇసుకను అక్రమంగా రవాణా చేస్తున్న ఒక ట్రాక్టర్ రెవెన్యూ అధికారులకు పట్టుబడింది. ట్రాక్టర్ డ్రైవర్ ను విచారించగా ఈ ట్రాక్టర్ మొగుళ్లపల్లి మండలానికి సరిహద్దులో పొరుగున ఉన్న హనుమకొండ జిల్లాలోని మండలానికి చెందిన ఓ ప్రభుత్వ టీచర్ దని స్టేట్ మెంట్ ఇచ్చినట్లు రెవెన్యూ అధికారులు వెల్లడించారు. తాము పట్టుకున్న ఆ ఇసుక ట్రాక్టర్ ను మొగుళ్లపల్లి పోలీసులకు అప్పగించారు. ప్రస్తుతం సదరు ట్రాక్టర్ పోలీస్ స్టేషన్ లోనే ఉన్నట్లు తెలిసింది. భూపాలపల్లి జిల్లాలోనే పనిచేస్తున్న ఈ ట్రాక్టర్ యజమాని అయిన ప్రభుత్వ టీచర్ పెద్ద మొత్తంలో ఇసుక అక్రమ రవాణాకు పాల్పడుతున్నట్లు చాలా కాలంగా ఆరోపణలు ఉండటం గమనార్హం.

**- చర్యలేమిటి..?**

వాగు నుంచి ఇసుకను అక్రమంగా రవాణా చేస్తున్న ట్రాక్టర్ ను రెవెన్యూ అధికారులు పట్టుకొని పోలీసులకు అప్పగించి బుధవారం వరకు నాలుగు రోజులు గడిచింది. అయితే ఈ ఘటనపై అధికారులు తీసుకున్న చర్యలపై స్పష్టత లేదని సమాచారం. తాము పట్టుకున్న ట్రాక్టర్ ను విచారణ జరిపి కేసు నమోదు చేయాలని పోలీసులకు సూచించినట్లు మొగుళ్లపల్లి మండల తహసిల్దార్ సునీత 'అక్షరదర్బార్' కు చెప్పారు. కాగా స్పష్టత లేదని దీనిపై ఇప్పటి వరకు పోలీసులు ఎలాంటి చర్యలు తీసుకోలేదని తెలిసింది. సాధారణంగా ప్రభుత్వ టీచర్ ట్రాక్టర్ ఇసుకను అక్రమంగా రవాణా చేస్తూ పట్టుబడిన వెంటనే అధికారులు సదరు టీచర్ వ్యవహారాన్ని సంబంధిత విద్యాశాఖ అధికారుల దృష్టికి తీసుకెళ్తారని, ఇసుక అక్రమ రవాణా చేయడంపై కేసు నమోదు చేస్తారు, లేదా మైనింగ్, రవాణా శాఖ దృష్టికి తీసుకెళ్తారని స్థానికులు భావించారు. ఇప్పటి వరకు ఇలాంటివేవీ జరగకపోవడం చర్చనీయాంశమైంది. అంతేకాదు పట్టుబడిన ట్రాక్టర్ వ్యవసాయ పనులు మాత్రమే చేయాల్సి ఉండగా ఇసుక అక్రమ రవాణా చేస్తున్నట్లు కూడా ఈ సందర్భంగా బయటపడినట్లు తెలుస్తోంది. ఈ ట్రాక్టర్ కు చెందిన ప్రభుత్వ టీచర్ సమీప బంధువు ఒకరు ఓ పోలీస్ స్టేషన్ లో పనిచేస్తూ సదరు టీచర్ కు తన వంతు సహకారం అందిస్తున్నారనేది కూడా ప్రచారంలో ఉంది.

# మూగజీవాల అక్రమ రవాణా!

- కాటారంలో అర్ధరాత్రి పట్టుకున్న పోలీసులు
- సుమారు 30 పశువులు ఉన్నట్లు సమాచారం
- రాంపూర్లోని గోశాలకు పశువుల తరలింపు
- అక్రమ పశువుల రవాణా చేస్తే కఠిన చర్యలు




అక్షరదర్బార్, కాటారం : కాటారం, మహాముత్తారం మండలాల్లో మూగ జీవాల అక్రమ రవాణా యథేచ్ఛగా సాగుతోంది. కొందరు కేటుగాళ్లు మూగజీవాలను కబేళాలకు తరలిస్తూ సొమ్ముచేసుకుంటున్నారు. సంతల ముసుగులో అక్రమార్కులు మూగజీవాలను కొనుగోలు చేసి కంటైనర్లలో తరలిస్తున్నారు. ఎలాంటి పర్మిషన్లు లేకుండా రాత్రికి రాత్రే తరలిస్తూ వాటి మాంసంతో వ్యాపారం చేస్తున్నట్లుగా తెలుస్తోంది. ఈ తతంగం తెలంగాణ రాష్ట్ర సరిహద్దు రాష్ట్రాలైన మహారాష్ట్ర,ఛతీస్ఘడ్ రాష్ట్రాల్లో తరుచూ జరుగుతుండగా మహాముత్తారం మండలంల రెడ్డిపల్లిలో ఈ దందా పాకింది. దీంతో కాటారం పోలీసులు అప్రమత్తం కావడంతో అక్రమార్కుల ముఠా గుట్టురట్టు అయింది. కాటారం మండలంలోని ఇబ్రహీంపల్లి గ్రామానికి చెందిన సయ్యద్ ఖయ్యూబ్, అఫ్రోజ్, పోతుల్వాయి గ్రామానికి చెందిన పిట్టల అనిల్,సిద్దిపేట కు చెందిన వ్యాన్ డ్రైవర్ షరీఫ్ మహాముత్తారం మండలం రెడ్డిపల్లి గ్రామానికి చెందిన హరిబాబు వద్ద 30 మూగజీవాలను కొనుగోలు చేసి కంటైనర్లో తరలిస్తున్నట్లుగా బుధవారం తెల్లవారుజామున కాటారం ట్రైనీ ఎస్సై గీతా రాథోడ్ పట్టుకున్నారు.

**- స్థానికులే సూత్రధారులు**

గత కొన్నాళ్లుగా కాటారం సబ్ డివిజన్ మండలాల్లో గుట్టుచప్పుడు కాకుండా అక్రమ రవాణా సాగుతున్నట్లుగా సమాచారం. స్థానిక గ్రామాలకు చెందిన కొందరు వ్యక్తులకు ఈ దందాలో ప్రమేయమున్నట్లు తెలుస్తుండగా బుధవారం తెల్లవారుజామున మూగజీవాల కంటైనర్ పట్టుబడడం చర్చనీయాంశమైంది. ఇబ్రహీంపల్లి, పోతుల్వాయి గ్రామాలకు చెందిన కొందరు వ్యక్తులే ఈ దందాలో సూత్రధారులుగా మారారు. కాగా గతంలో అర్ధరాత్రుల సమయంలో ఈ ప్రాంతంలో రేషన్ మాఫియా కోరలు చాపగా సన్నబియ్యం పంపిణీతో ఆ దందాకు ఫుల్ స్టాప్ పడినట్లయ్యింది. అయితే తాజాగా మూగజీవాల అక్రమ రవాణా మాఫియా తెరపైకి రావడంతో పోలీసులకు పెను సవాల్ గా మారింది. కాగా కాటారం సీఐ నాగార్జున రావు స్పందిస్తూ మూగజీవాల అక్రమ రవాణా విషయంలో రాజీ పడేది లేదని ఎలాంటి అనుమతులు లేకుండా రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# పశ్చిమలో మరో మణిహారం

- ఎడ్యుకేషన్ హబ్ గా వెస్ట్
- రూ.200 కోట్లతో ఇంటిగ్రేటెడ్ పాఠశాల
- జీఓ విడుదల చేసిన ప్రభుత్వం
- వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని వెల్లడి
- సీఎం, డిప్యూటీ సీఎం చిత్ర పటాలకు క్షీరాభిషేకం



అక్షరదర్బార్, హనుమకొండ: పశ్చిమ విద్యా సిగలో మరో మైలురాయి దాటిందని, ఈ మహత్తర ఘట్టానికి రూ.200 కోట్లతో జీఓ జారీ చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు జిల్లా, నియోజకవర్గ ప్రజల పక్షాన ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలుపుతున్నట్లు వరంగల్ పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి తెలిపారు. హనుమకొండలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రధానంగా విద్యావ్యవస్థ పటిష్టంగా ఉన్న నగరంలో రూ.200 కోట్లతో ఇంటిగ్రేటెడ్ పాఠశాల ఏర్పాటు చేయడం ద్వారా వరంగల్ పశ్చిమ నియోజకవర్గం విద్యా హబ్ గా మారనున్నదని తెలిపారు. ఈ రోజు రాష్ట్ర వ్యాప్తంగా బడుగు బలహీన వర్గాలకు విద్య అందించేందుకు రూ.4000 కోట్లతో 20 కొత్త ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలల ఏర్పాటుకు ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని ఎమ్మెల్యే హర్షం వ్యక్తంచేశారు. హనుమకొండ చరిత్రలో ఇది సువర్ణ అధ్యాయం అని పేర్కొన్నారు.

మెడికల్ హబ్ గా, ఎడ్యుకేషన్ హబ్ గా, ఆధ్యాత్మిక నగరంగా అభివృద్ధి చెందుతున్నదని, చరిత్రలో ఎన్నడూ జరగని భద్రకాళి అమ్మవారి మాడవీధులు, చెరువు ప్రక్షాళన పనులు జరుగుతున్నాయని అన్నారు. హన్మకొండ జిల్లాలో 15 నెలల్లో జరిగిన ప్రతి కార్యక్రమంపై క్యాలెండర్ విడుదల చేస్తానని, మీకు చిత్తశుద్ధి ఉంటే చర్చకు సిద్ధమా అని సవాల్ విసిరారు. అనంతరం స్థానిక నేతలతో కలిసి సీఎం రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చిత్ర పటాలకు క్షీరాభిషేకం చేసి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సమావేశంలో పీసీసీ సభ్యులు ఈవీ శ్రీనివాస్ రావు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అజీజ్ ఖాన్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ తోట వెంకటేశ్వర్లు, జిల్లా మహిళా అధ్యక్షురాలు బంక సరళ యాదవ్, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు రామకృష్ణ, బ్లాక్ అధ్యక్షులు లక్ష్మా రెడ్డి, సంపత్ యాదవ్, అంబేద్కర్ రాజు, కార్పొరేట తదితరులు పాల్గొన్నారు.

# విపత్తులపై వలంటీర్లకు శిక్షణ

**శిక్షణ పొందుతున్న 80 మంది వలంటీర్లు**





అక్షర దర్బార్, పరకాల : పరకాల పురపాలక సంఘంలో బుధవారం రోజు హనుమకొండ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు రాష్ట్ర విపత్తుల సంస్థచే విపత్తు నిర్వహణలో భాగంగా పట్టణంలోని 80 మంది వాలెంటర్లకు ప్రకృతి విపత్తులను ఎదుర్కోవడం గురించి వివిధ శాఖలకు చెందిన నిపుణులచే శిక్షణ తరగతుల కార్యక్రమం పరకాల ఆర్డిఓ డాక్టర్ నారాయణ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆర్డీఓ మాట్లాడుతూ విపత్తు సంస్థ ద్వారా వాలంటీర్లు శిక్షణ పొందడం గొప్ప అవకాశం అని, శిక్షణ పొందిన వాలంటీర్లు ఏమైనా విపత్తులు వస్తే వెంటనే ప్రజలకు అందుబాటులో ఉండి ఆదుకుంటారని అన్నారు. పరకాల మున్సిపల్ కమిషనర్ సిహెచ్ వెంకటేష్ మాట్లాడుతూ వైపరీత్యాలు ప్రకృతి పరంగా సహజంగా ఏర్పడినప్పుడు శిక్షణ పొందిన వాలంటీర్లు ప్రజలకు అందుబాటులో ఉండి వారి సేవలను ప్రజల రక్షణ కోసం వినియోగించుకుంటారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ దివ్య, స్టేషన్ ఫైర్ ఆఫీసర్ భద్రయ్య, మెప్మా ఎడిఎంసి సతీష్, వాలంటీర్లు, తదితరులు పాల్గొన్నారు.



# ట్రంప్ విధానాలతో భారత విద్యార్థులకు తీవ్ర నష్టం

- **ఎంసీపీఐ(యు) జాతీయ ప్రధాన కార్యదర్శి మద్దికాయల అశోక్ ఓంకార్**




అక్షరదర్బార్, వరంగల్ : ట్రంప్ విధానాలతో వర్తమాన దేశాలకు, విదేశీ ఉన్నత విద్యను అభ్యసించాలనుకునే విద్యార్థులకు తీవ్ర నష్టం వాటిల్లుతున్నదని ఎంసీపీఐ(యు) జాతీయ ప్రధాన కార్యదర్శి మద్దికాయల అశోక్ ఓంకార్ అన్నారు. బుధవారం భారత మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ (ఐక్య)-ఎంసిపిఐ(యు) పోలిట్ బ్యూరో సమావేశాలు గత రెండు రోజులుగా వరంగల్లో జరుగుతున్న సందర్భంగా అండర్ బ్రిడ్జి ప్రాంతంలోని ఓంకార్ భవన్ లో మీడియా సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మద్ది కాయల అశోక్ ఓంకార్ మాట్లాడుతూ ప్రపంచంలో అనేక దేశాల్లో ఆర్థిక మాంద్యం పెరుగుతున్నదని అమెరికా సైతం అదే దిశలో కొనసాగుతున్నదని అది కప్పిపుచ్చుకోవడానికి ఇతర దేశాల్లో వచ్చిన తగాదాలను తన అనుకూలంగా మార్చుకునేందుకు యుద్ధోన్మాదాన్ని ప్రేరేపించేందుకు ప్రయత్నిస్తున్నదని తెలిపారు. ట్రంప్ విధానాలను వ్యతిరేకించాల్సిన భారత ప్రభుత్వం అందుకు విరుద్ధంగా అమెరికాకు మోకరిల్లి దేశానికి తీరని నష్టాన్ని చేకూరుస్తుందని ఆరోపించారు. ఆపరేషన్ కగార్ పేరుతో అత్యంత క్రూరంగా మావోయిస్టులను చంపుతున్నారని మండిపడ్డారు. పార్టీ పోలిట్ బ్యూరో సభ్యులు కామ్రేడ్ కిరణ్ జిత్ సింగ్ శేఖాన్ మాట్లాడుతూ ఢిల్లీ సరిహద్దుల్లో చారిత్రాత్మక రైతాంగ ఉద్యమం మోడీ ప్రభుత్వ వెన్నులో వణుకు పుట్టించిందని అలాంటి ఉద్యమాలను నిర్మించేందుకు రైతు సంఘాలు కృషి చేస్తున్నాయని పేర్కొన్నారు. సమావేశంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి, పోలిట్ బ్యూరో సభ్యులు కామ్రేడ్ మహేంద్ర నేహ్, అనుభవ్ దాస్ శాస్త్రి, కాటం నాగభూషణం, వల్లెపు ఉపేందర్ రెడ్డి, జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు గోనె కుమారస్వామి ఎన్ రెడ్డి హంసారెడ్డి మంద రవి రాష్ట్ర కమిటీ సభ్యులు గడ్డం నాగార్జున నర్ర ప్రతాప్ నగర కార్యదర్శి సుంచు జగదీశ్వర్ నాయకులు అప్పరపురి నరసయ్య మాలి ప్రభాకర్ మల్లికార్జున్ నాగేష్ తదితరులు పాల్గొన్నారు.



# జర్నలిస్టుల సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తా

- **నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి**
- **తెలంగాణ జర్నలిస్టుల ఫోరం వాల్ పోస్టర్ ఆవిష్కరణ**

నర్సంపేట,అక్షర దర్బార్#జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు తాను కృషి చేస్తానని నర్సంపేట ఎమ్మెల్యే మాధవరెడ్డి అన్నారు బుధవారం నర్సంపేట ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఆవరణలో తెలంగాణ జర్నలిస్టు ఫోరం రజతోత్సవాల సందర్భంగా హైదరాబాదులో ఏర్పాటు చేస్తున్న మహాసభకు హాజరుకావాలని రూపొందించిన వాల్ పోస్టర్లను స్థానిక జర్నలిస్టులతో కలిసి దొంతి మాధవ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జర్నలిస్టులకు తెలంగాణ జర్నలిస్టుల ఫోరం బాధ్యులకు రజతోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

# సంఘ సేవల్లో ముందుండాలి

- **దుగ్గొండి పురుషుల పొదుపు సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు నీల రవీందర్**



అక్షర దర్బార్, నర్సంపేట : గ్రామీణ ప్రజల్లో సమిష్టిగా పొదుపు చేయు అలవాట్లు ప్రవేశపెట్టి సంఘటితంగా సహకార శక్తిని పెంపొందించడం కోసం స్వకృషి ఉద్యమం పనిచేస్తుందని సంఘాలు మరింత అభివృద్ధి చెందాలంటే యువత సంఘానికి సేవలు అందించడానికి ముందుకు రావాలని దుగ్గొండి పురుషుల పొదుపు సమితి వ్యవస్థాపక అధ్యక్షులు నీల రవీందర్,ప్రస్తుత అధ్యక్షుడు మహమ్మద్ ఉస్మాన్ అన్నారు. బుధ వారం నర్సంపేట మండలంలోని కమ్మపల్లి గ్రామంలో గల నేతాజీ పురుషుల పొదుపు సంఘం 25 వ వార్షికోత్సవం సిల్వర్ జూబ్లీ మహోత్సవం కార్యక్రమం సంఘం అధ్యక్షుడు పెండ్యాల మల్లేశం అధ్యక్షతన జరిగింది. సంఘ 2024-25 వార్షిక ఆదాయ వ్యయాల నివేదికలను సంఘం అధ్యక్షుడు మల్లేశం, గణకుడు ధూపటి వెంకటేశ్వర్లు ప్రవేశపెట్టారు. కార్యక్రమంలో సంఘ వ్యవస్థాపక అధ్యక్షులు వల్లుబెల్లి రంగారెడ్డి,సంఘ ఉపాధ్యక్షులు గంగిడి రాజిరెడ్డి పాలకవర్గ సభ్యులు చిట్టోజు రాము, పంజాల భాస్కర్, వల్లుబెల్లి మోహన్ రెడ్డి, మిట్టగడపల సాంబయ్య,అన్నం లింగారెడ్డి,ఓదెల రవి,మెరుగు రాజు, ఒద్దుల బుచ్చిరెడ్డి, వంగపెల్లి కమలాకర్ రెడ్డి, మిట్టగడపల బాబు,మాజీ అధ్యక్షులు నరహరి కట్టారెడ్డి, సాంబరాతి శ్రీనివాస్, చిట్టోజు రమణ చారి,పెండ్యాల మల్లేశం,సాంబరాతి రమేష్, చిట్టోజు రాము,గంగిడి రాజిరెడ్డి, వ్యవస్థాపక పాలకవర్గం లింగాల నరసయ్య, దొడ్డు జయపాల్ రెడ్డి,మాజీ వ్యవస్థాపక పాలకవర్గం సభ్యులు,సమితి పరిది సంఘాల అధ్యక్షులు కందుల శ్రీనివాస్ గౌడ్,ప్రభాకర్,రాయరాకుల రమేష్,బాబు,సమితి గణకుడు రమణాచారి,సభ్యులు పాల్గొన్నారు.

**నూతన కమిటీ ఎన్నిక..**

నేతాజీ పురుషుల పొదుపు సంఘం 2025-26 సంవత్సరానికి గాను అధ్యక్ష ఉపాధ్యక్షుల ఎన్నికల కోసం ఎన్నికల అధికారి కందుల శ్రీనివాస్ గౌడ్ చేపట్టగా అధ్యక్షులుగా అన్నం లింగారెడ్డి,ఉపాధ్యక్షులుగా మేర్గు రాజు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఈ కార్యక్రమంలో సమితి అధ్యక్షుడు మహమ్మద్ ఉస్మాన్,సంఘం అధ్యక్షుడు మల్లేశం,ఉపాధ్యక్షుడు రాజిరెడ్డి పాలకవర్గం పాల్గొన్నారు.

# మంచినీటి బోరును సద్వినియోగం చేసుకోవాలి

**ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**

అక్షర దర్బార్,రేగొండ: మంచినీటి బోరును గ్రామస్తులు సద్వినియోగం చేసుకోవాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. బుధవారం రేగొండ మండల కేంద్రంలో పర్యటించిన ఎమ్మెల్యే రూ.4 లక్షల వ్యయంతో కొత్తగా వేసిన రెండు బోరు మోటార్లను స్విచ్ఛాన్ చేసి ప్రారంభించారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేత, దామరంచపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మొట్టే కిరణ్ పటేల్ జన్మదినం సందర్భంగా రేగొండ మండల కేంద్రంలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు కిరణ్ పటేల్ కు శాలువా కప్పి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం బర్త్ డే కేకు కట్ చేసి కిరణ్ పటేల్ కు తినిపించారు. కార్యక్రమంలో రేగొండ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఇప్పకాయల నర్సయ్య,భూపాలపల్లి వ్యవసాయ కమిటీ చైర్మన్ గుటోజు కిష్టయ్య, పీఏసీఎస్ చైర్మన్ నడిపెల్లి విజ్జన్ రావు,రేగొండ ఎంపీడీఓ వేంకటేశ్వర్లు,కాంగ్రెస్ నాయకులు పున్నం రవి, పట్టెం శంకర్,గంగుల రమణారెడ్డి,తిరుమలగిరి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నిమ్మల విజేందర్,బుగులోని జాతర చైర్మన్ రోంటాల వెంకటస్వామి,పల్నాటి శ్రీను, అధికారులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



# శాయంపేట గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా వరద రాజు

అక్షర దర్బార్, శాయంపేట : శాయంపేట గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా మారేపల్లి వరదరాజు ఎన్నికైనట్లు శాయంపేట గ్రామ కాంగ్రెస్ పార్టీ కమిటీ ఇన్చార్జులు మాజీ ఎంపీటీసీ కొమ్ముల భాస్కర్, మారేపల్లి సాంబయ్య, ఏఎంసి వైస్ చైర్మన్ మారేపల్లి రవీందర్ తెలిపారు. ఈ సందర్భంగా మారేపల్లి రాజు మాట్లాడుతూ ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు నాయకత్వంలో కష్టపడి పనిచేసి పార్టీ అభివృద్ధికి తోడ్పడుతానని తెలిపారు. కార్యక్రమంలో ఐ ఎన్ టి యు సి మండల అధ్యక్షుడు మారేపల్లి రాజేందర్, మారేపల్లి కట్టయ్య, యూత్ మండల అధ్యక్షుడు సాదు నాగరాజు, చింతల రవిపాల్ పాల్గొన్నారు.



# ఆయా దహన సంస్కారాలకు ఆర్థిక సాయం


అక్షర దర్బార్, చిట్యాల : చిట్యాల మండలంలోని అందుకు తండా గ్రామంలోని అంగన్వాడీ కేంద్రం-1 ఆయా భూక్య విమలమ్మ (56) మంగళవారం అనారోగ్యంతో మృతి చెందింది. విషయం తెలుసుకున్న ఇంచార్జి బీడబ్ల్యూఓ ఐసీడీఎస్ సీడీపీఓ మల్లీశ్వరి దహన సంస్కారాల కింద రూ.పదివేల ఆర్థిక సహాయాన్ని బాధిత కుటుంబ సభ్యులకు అందించారు.



# కళ్యాణ లక్ష్మి పథకం పేదలకు వరం

- ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి
- లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ

అక్షర దర్బార్, పరకాల : కళ్యాణ లక్ష్మీ పథకం పేదలకు ఒక వరం అని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు. బుధవారం పరకాల పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పరకాల పట్టణానికి చెందిన కల్యాణ లక్ష్మి చెక్కులను పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నూతనంగా వివాహం చేసుకున్న జంటలకు కల్యాణ లక్ష్మి పథకం ఇస్తుందని ఇది పేదలకు ఒక వరంగా ఉపయోగపడు తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పరకాల, నడికూడ మండల అధ్యక్షులు కట్కూరి దేవేందర్ రెడ్డి, బుర్ర దేవేందర్ గౌడ్, శ్రీ కుంకుమేశ్వర ఆలయ కమిటీ చైర్మన్ కొలుగురి రాజేశ్వర్ రావు, మాజీ ఎంపిటిసిలు మాజీ సర్పంచ్ పర్నెం మల్లారెడ్డి, కోతపెల్లీ రవి, చాడ తిరుపతి రెడ్డి, ఎస్సీ విభాగం అధ్యక్షులు బొమ్మకంటి చంద్రమౌళి, ఎఎంసి డైరెక్టర్ దాసరి బిక్షపతి, పరకాల పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ మంద నాగరాజు, ఏజీపీ లక్కం శంకర్, కాంగ్రెస్ నాయకులు ఎకు రవికుమార్, ఎండి షఫీ, గోవింద సురేష్ తదిత రులు పాల్గొన్నారు.





## కాటారంలో అధ్వాన్నంగా
# అంతర్గత రోడ్లు

- డ్రేనేజీ, సీసీ రోడ్లు లేక తీవ్ర ప్రజల ఇబ్బందులు
- లీడర్ల ఇష్టానురంగానే అభివృద్ధి పనులు
- పలు వీధుల్లో అభివృద్ధి పనులపై మొండిచెయ్యి
- మంత్రి శ్రీధర్ బాబు పట్టించుకోవాలంటూ వేడుకోలు



అక్షరదర్బార్, కాటారం : కాటారం అనేది సబ్ డివిజన్ కేంద్రంగా విరాజిల్లుతూ వడివడిగా పట్టణం వలె అభివృద్ధి చెందుతున్న ప్రాంతంగా అంతటా చర్చించుకుంటున్న పేరు.అంతే కాకుండా ఐటీ మినిష్టర్ సొంత మండలం కూడా కావడంతో అభివృద్ధి ఇక ఖాయమని అందరూ భావించగా అందుకనుగుణంగా కాటారంలో పెద్ద మొత్తంలో అభివృద్ధి పనులను తీసుకువచ్చి శంఖుస్థాపనలు సైతం జరుగుతున్న మాట వాస్తవమే.అయితే కాటారం మండలకేంద్రంలోని పలు పుర వీధులపై అధికార పార్టీ నాయకులు,సంబంధిత అధికారులు సవితి తల్లి ప్రేమ చూపిస్తున్నారంటూ ఆయా వీధుల్లోని ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు.పుర వీధుల్లో కనీస అవసరాలైన డ్రైనేజీలు,సీసీ రోడ్లు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్న తీరు వర్ణనాతీతమనే చెప్పుకోవచ్చు.అధి కార పార్టీ నాయకులకు చెందిన వీధుల్లో మాత్రమే అభివృద్ధి పనులు జరుగుతుండగా మిగతా వీధుల పట్ల వివక్ష చూపిస్తూ అభివృద్ధి పనుల విషయంలో మొండి చెయ్యి చూపిస్తున్నట్లుగా విమర్శలు వెలువె త్తుతున్నాయి.ఎక్కడో దూరంగా ఉన్న వీధుల మాట దేవుడెరుగు గాని కనీసం కాటారం మెయిన్ సెంటర్ కు సమీప వీధులుగా చెప్పుకునే బొప్పారం ఆటో స్టాండ్ గల్లీ,మసీదు వాడలతో పాటు ఇతరత్రా వీధుల్లో డ్రైనేజీ సిస్టం లేక మురుగు నీరు రోడ్డుపై పారుతుందని ప్రజలు వేదన చెందుతున్నారు.ఆయా వీధుల్లో ఎప్పుడో వేసిన సీసీ రోడ్లు సైతం పూర్తిగా పాడవ్వడంతో వర్షపు నీరు రోడ్లపై నిలుస్తున్నాయని ప్రజలు వాపోతున్నారు.అభివృద్ధి పనుల విషయం లో సంబంధిత అధికారులకు విన్నవిద్దామనుకుంటే మా చేతుల్లో ఏం లేదని అంతా పైవాడి దయ అన్నట్లుగా పరోక్ష సమాధానాలు ఇస్తున్నట్లుగా ప్రజలు చర్చించుకున్నారు.

**లీడర్లే కాంట్రాక్టర్లైన వేళా విశేషం..!**

ఎక్కడైన అభివృద్ధి లోపాలుంటే సాధారణంగా ప్రజలు అధికారులకు మొరపెట్టుకుని తమ సమస్యలు తీర్చుకుంటుంటారు. అయితే కాటారం మండలకేంద్రంలో మాత్రం అందుకు విరుద్ధంగా జరుగుతున్నాయి. సీసీ రోడ్లు,డ్రైనేజీ,ఇతరత్రా అభివృద్ధి పనులు కావాలంటే కొందరు చోటా మోటా లీడర్ల ఇంటి చుట్టూ ప్రదక్షిణలు చేసుకోవా ల్సిన దుస్థితి ఏర్పడగా దానికి ప్రధాన కారణం ఆ లీడర్లే కాంట్రాక్టర్లుగా మారిన పరిస్థితులనే చెప్పుకో వచ్చు. దీంతో సదరు నాయకులు తమ వీధులతో పాటు వారి అనుచరులు, నచ్చిన వారి వీధుల్లో మాత్రమే అభివృద్ధి పనులు చేస్తున్నట్లుగా ఆరోప ణలు వినిపిస్తున్నాయి. ఇలా లీడర్లే కాంట్రాక్టర్లు కావడంతో మేమేం చేయలేమని అధికారులు సమ స్యలపై వచ్చిన ప్రజలతో చెబుతున్నట్లు సమాచారం. కాగా లీడర్లు లేని గల్లీలు కొన్ని ఉండగా వారికి లీడర్లు పరిచయం లేకపోవడంతో ఎవ్వరికి చెప్పుకోవాలో తెలియక నిస్సహాయ స్థితిలో మిన్న కుండిపోతున్నారు.వర్షాకాలం రావడంతో దోమలు వ్యాప్తి చెంది రోగాల బారిన పడే అవకాశాలున్నా యని.. మా వీధుల కష్టాలు పట్టించుకోండి లీడర్ సాబ్ అంటూ ప్రజలు మొరపెట్టుకుంటున్నారు.

## సమన్వయంతోనే
# పుష్కరాలు విజయవంతం



**జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

అక్షర దర్బార్, భూపాలపల్లి క్రైమ్ : సరస్వతి పుష్కరాలు అన్ని శాఖల సమన్వయంతో విజయ వంతం అయ్యాయని భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఎస్పీ కిరణ్ ఖరేలు సంయుక్తంగా ప్రక టించారు, బుధవారం ఐడిఓసి కార్యాలయంలో ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పుష్కరాలకు 30.లక్షల మందికి పైగా భక్తులు వచ్చారని తెలిపారు. భక్తుల భద్రత కోసం సింగరేణి రెస్క్యూ టీము, ఎస్డీఆర్ ఎఫ్, ఎన్డీఆర్ఎఫ్ టీములు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వర్షం వల్ల అవాంతరాలు వచ్చినా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా ఏర్పాట్లు చేశామని తెలిపారు. ఎస్పీ కిరణ్ ఖరే మాట్లాడుతూ సరస్వతి పుష్కరాల్లో 3 వేల మంది పోలీసులతో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కాళేశ్వరం చిన్న గ్రామమని లక్షల్లో భక్తులు వచ్చినా ఎలాంటి ఇబ్బందులు రాకుండా చేశామని తెలిపారు. అధిక ఉష్ణోగ్రతలు, వర్షం వల్ల ఇబ్బందులు వచ్చినా 24 గంటలు పనిచేశామని తెలిపారు. 200 సీసీ కెమెరాలతో కాళేశ్వరం సరస్వతి పుష్కరాలపై నిరంతర నిఘా ఏర్పాటు చేశామని వివరించారు. సమావేశంలో కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, ఎఎస్పీ బోనాల కిషన్, డిపిఆర్ఓ శ్రీనివాస్, కాటారం డిఎస్పీ రామిరెడ్డి తది తరులు. పాల్గొన్నారు.

## పాలకుర్తికి ఇంటిగ్రేటెడ్ స్కూల్

- ఫలించిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి కృషి
- సీఎం రేవంత్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు



అక్షర దర్బార్,తొర్రూరు : పాలకుర్తి నియోజకవర్గానికి రూ.200 కోట్ల నిధులతో ఆధునిక సదుపాయాలతో కూడిన ఇంటిగ్రేటెడ్ స్కూల్‌ను రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసింది. ఈ ప్రాజెక్టు సాధించ డంలో స్థానిక ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి కృషి ప్రధానంగా నిలిచింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ.. పాలకుర్తి విద్యారంగ అభివృద్ధిలో ఇది ఒక కీలక మైలురాయి అని పిల్లలు ఇక మెట్రో స్థాయి వసతులతో కూడిన పాఠశాలలో చదివే అవకాశాన్ని పొందనున్నారని తెలిపారు. ఈ ప్రాజెక్టు రాష్ట్రానికి, ముఖ్యంగా మా పాలకుర్తి నియోజకవర్గానికి రావడం గర్వంగా ఉందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ ఇంటిగ్రేటెడ్ స్కూల్ మంజూరులో కీలక పాత్ర పోషించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, రాష్ట్ర ప్రభుత్వానికి మా పాలకుర్తి నియోజకవర్గ ప్రజలందరి తరఫున కృతజ్ఞతలు తెలియజే స్తున్నామని పేర్కొన్నారు.

## ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలి

- వరంగల్ కలెక్టర్ డాక్టర్ సత్య శారద
- ధాన్యం కోనుగోలు కేంద్రాల పరిశీలన



అక్షర దర్బార్, ఖానాపూర్ : ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలనీ వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద తెలిపారు.బుధవారం ఖానాపూర్ మండల కేంద్రంతో పాటు పెద్దమ్మ గడ్డ, మనుబోతుల గడ్డ గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను, ధాన్యం సేకరణ, రవాణా తదితర అంశాలను క్షేత్రస్థాయిలో ఆమె విస్తృతంగా పర్యటించి పరిశీలిం చారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం సూచించిన ప్రకారం రైతుల నుండి ధాన్యం పక్కాగా సేకరించడం జరుగుతుందని తెలిపారు. రైతులు, ఎలాంటి ఆందోళనకు రైతులు గురి కావద్దని కలెక్టర్ సూచించారు. కార్యక్రమంలో డి ఆర్ డి ఓ కౌసల్య దేవి, జిల్లా సహకార అధికారి నీరజ, జిల్లా పౌర సరఫ రాల జిల్లా మేనేజర్ సంధ్యారాణి, జిల్లా పౌరా సంభవ సరఫరాల ఆధికారి కిష్టయ్య, ఆర్డీఓ సత్యపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రుణ గ్రహీతలకు ఆదర్శంగా స్వయం సహాయక సంఘాలు

**అభినందించిన ఎస్‌బీఐ మేనేజర్ నవీన్**

**- వాటర్ కూలర్ బహుకరణ**

అక్షర దర్బార్, మొగుళ్లపల్లి: మొగుళ్లపల్లి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నుండి మొగుళ్ళ పల్లి మహిళ స్వయం సహాయక సంఘాలు బ్యాంకు ద్వారా తీసుకున్న రుణాలను నూటికి నూరు శాతం తిరిగి చెల్లిస్తూ రుణ గ్రహీతలకు ఆదర్శంగా నిలిచారని మొగుళ్ళ పల్లి ఎస్బిఐ బ్యాంక్ మేనేజర్ బి నవీన్ తెలిపారు వారిని అభినందిస్తూ బహుమతిగా వాటర్ కూలర్ కం డిస్పెన్సన్ను వెలుగు మండల సమైక్య అధ్యక్షురాలు కొలిపాక రమాదేవి మరియు కార్యదర్శి రేండ్ల సునీతకు బహుమతిగా అందించారు. బుధవారం వెలుగు మండల సమాఖ్య కార్యాలయంలో వివోఏ ల సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ఎస్బిఐ బ్యాంక్ మేనేజర్ నవీన్ ఫీల్డ్ ఆఫీసర్ రాజశేఖర్ హాజరయ్యారు మొగుళ్ళ పల్లి ఏపిఎం రవి వర్మ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మొగుళ్ళ పల్లి మండల సమైక్య సభ్యులు పాల్గొన్నారు. మహిళలకు రుణాలు అందించడంలో విశేష కృషి చేస్తున్న అంబాల రవివర్మను సీసీలు బత్తిని శ్రీనివాస్ బత్తిని ప్రవీణ్ వివోఏలు తిరుపతి వడ్డేపల్లి బాలకృష్ణ బాబు రావు మాధవి లను బ్యాంక్ మేనేజర్ అభినందించారు. కార్యక్రమంలో ఎస్బిఐ బ్రాంచి మేనేజర్ నవీన్ ఫీల్డ్ ఆఫీసర్ రాజశేఖర్ వెలుగు మండల సమాఖ్య అధ్యక్షురాలు శ్రీమతి కొలిపాక రమాదేవి కార్యదర్శి రేండ్ల సునీత తదితరులు పాల్గొన్నారు.

# నక్సల్ రహిత జిల్లాగా బస్తర్

**- కేంద్ర ప్రభుత్వం నిర్ణయం**

అక్షరదర్బార్, హైదరాబాద్: నక్సల్ ప్రభావిత ప్రాంతాల జాబితా నుంచి ఛత్తీస్ గడ్ రాష్ట్రంలోని బస్తర్ జిల్లాను తొలగిస్తూ కేంద్ర ప్రభుత్వం బుధవారం నిర్ణయం తీసుకుంది. కొన్నేళ్ల నుంచి భద్రతా దళాలు, రాష్ట్ర ప్రభుత్వం, స్థానిక ప్రజల ఉమ్మడి ప్రయత్నాల కారణంగా బస్తర్ లో నక్సలైట్ల ఏరివేత సమర్థవంతంగా ముగిసిందని తెలిపింది. ఈ ప్రాంతంలో ప్రస్తుతం శాంతి పునరుద్ధరించబడిందని వివరించింది. ప్రస్తుతం బస్తర్ జిల్లాలో కొనసాగుతున్న అభివృద్ధి పనులు నక్సలిజాన్ని రూపుమాపేందుకు సహాయపడ్డాయని, బస్తర్ ను నక్సలిజం నుంచి బయటకు తీసుకురావడంలో ముఖ్యపాత్ర పోషించాయని తెలిపింది. ఈ ప్రాంతంలో పెట్టుబడులు, అభివృద్ధికి కొత్త ఉత్సాహాన్ని ఇస్తుందని భావిస్తున్నారు.



# బీఆర్ఎస్‌లో ఏం జరుగుతోంది?

- కాళేశ్వరం కుంగుబాటుపై కేసీఆర్, హరీశ్ కు నోటీసులు
- జూన్ మొదటి వారంలో విచారణకు హాజరుకావాలని స్పష్టం
- ఇటీవల పార్టీ అధినేతకు కవిత లేఖాస్త్రం
- తానే లేఖ రాశానని ఒప్పుకోలు.. తన సొంత జాగృతి విస్తరణపై దృష్టి
- తాజాగా సింగరేణిలో జాగృతి కుంపటి
- తెరమీదకు ఈ-ఫార్ములా కేసు.. కేటీఆర్ కు తాఖీదులు
- వరుస కుదుపులతో గులాబీ దళపతి ఉక్కిరి బిక్కిరి

అక్షరదర్బార్, ప్రధాన ప్రతినిధి

బీఆర్ ఎస్ పార్టీలో అంతర్గత సమస్యలను ఎదుర్కొంటున్నది. పార్టీ అధినేత కేసీఆర్ సైతం కొత్త కొత్త చిక్కులను చూసి బెంగటిల్లుతున్నట్లు ప్రచారం జరుగుతున్నది. గత సార్వత్రిక ఎన్నికల్లో బీఆర్ ఎస్ ఘోర పరాభవం చూసిన తర్వాత పార్టీ అధినేత పూర్తిగా ఫాం హౌస్ కే పరిమితమయ్యారు. ఇదే క్రమంలో ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో ఆయన కుమార్తె, ఎమ్మెల్సీ కవిత జైలుకు వెళ్లాల్సి వచ్చింది. ఆమె ఐదు నెలల పాటు తీహార్ జైలులో రిమాండ్ ఖైదీగా ఉన్నారు. అప్పుడు ఆమెపై అధికార పార్టీ కాంగ్రెస్, బీజేపీ నేతలు విరుచుకుపడ్డారు. ఆమెపై విమర్శనాస్త్రాలు సంధించారు. వాటినితిప్పికొట్టడంలో గులాబీ శ్రేణులు విఫలమయ్యాయని, అసలు.. తన విషయాన్ని పట్టించుకోలేదని ఆమె అలక వహించారని పార్టీ వర్గాలు భావిస్తున్నాయి. దీనిలో భాగంగానే ఆమె బెయిల్ నుంచి బయటకు వచ్చిన తర్వాత తన సొంత సంస్థ అయిన జాగృతి విస్తరణపై దృష్టిసారించారు. దీనిలో భాగంగానే ఆమె తాజాగా సింగరేణిలోకి అడుగుపెట్టారు. తెలంగాణ పరిధిలోని మొత్తం 11 సింగరేణి ఏరియాలకు 11 మంది జాగృతి కోఆర్డినేటర్లను నియమించారు. ఒకవైపు ఆ సింగరేణి కోఆర్డినేటర్లు




బీఆర్ ఎస్ గుర్తింపు సంఘమైన తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం (టీబీజీకేఎస్)తో సమన్వయం చేసుకుంటూ పనిచేస్తారనే గులాబీ పార్టీలు వర్గాలు చెప్తున్నప్పటికీ అవేమీ నమ్మేట్లుగా లేవని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

**- కాళేశ్వరం విచారణ చిక్కులు..**

బీఆర్ ఎస్ హయాంలో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్ట్ కుంగుబాటు నాటి సీఎం, పార్టీ అధినేత కేసీఆర్ కు కొత్త చిక్కులు తీసుకువచ్చాయి. ప్రాజెక్ట్ కుంగుబాటుపై ఇప్పటికే కేసీఆర్ సహా నాటి ఇరిగేషన్ మంత్రి హరీశ్ రావుకు నోటీసులు అందాయి. వారు వచ్చే నెల మొదటి వారంలో జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ఎదుట హాజరు కావాల్సి ఉన్నది. అయితే.. వీరు విచారణకు హాజరు కాకుండా కోర్టులను ఆశ్రయిస్తారని కొంతకాలం ప్రచారం జరిగింది. కానీ, అలా చేస్తే తాము తప్పు చేశారని, అందుకే కోర్టులను ఆశ్రయిస్తున్నారనే ప్రచారం జరుతుంది కాబట్టి వారు.. బహిరంగ విచారణకు హాజరు కావాలనే నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తున్నది.

**- మళ్లీ తెరపైకి ఫార్మ్యాలా-ఈ కేసు..**

బీఆర్ ఎస్ హయాంలో హైదరాబాద్ లో నిర్వహించిన ఫార్మ్యాలా ఈరేసు కార్యక్రమంలో అక్రమంగా నిధుల మళ్లింపు జరిగిందనే అంశంపై నాటి మంత్రి కేటీఆర్ కు అవినీతి మరకలు అంటుకున్నాయి. ఇదే కేసులో కేటీఆర్ అరెస్టవుతారనే ప్రచారం జరిగింది. కానీ.. కేటీఆర్ అరెస్ట్ అయితే ప్రజల్లో బీఆర్ ఎస్ కు సానుభూతి వస్తుందనే భయంతో అధికార పార్టీ అయిన కాంగ్రెస్ అరెస్ట్ చేయించలేదనే ప్రచారం జరుగుతున్నది. మళ్లీ తన సోదరి కవిత పార్టీ అధినేతకు లేఖాస్త్రం సంధించిన తర్వాత, కాళేశ్వరం కుంగుబాటు విషయంలో తన తండ్రి కేసీఆర్, ఆ పార్టీ నేత హరీశ్ రావుకు తాఖీదులు అందిన తర్వాత కేటీఆర్ అమెరికా పర్యటన వెనుక అంతర్యమేంటో తెలియక గులాబీ శ్రేణులు అయోమయానికి గురవుతున్నాయి.

**- కేటీఆర్ ట్వీట్.. హాట్ టాపిక్..**

"మేడిగడ్డ బరాజ్ కుంగుబాటంతా బూటకమని ఎన్డీఎస్ఏ నివేదిక ఇవ్వడం కాంగ్రెస్, బీజేపీకి చెంపపెట్టు. బీఆర్ఎస్ ముందు నుంచి చెప్తున్న మాటే ఇప్పుడు అక్షరాలా నిజమైంది. కనీస పరీక్షలు నిర్వహించకుండా ఎన్డీఎస్ఏ తుది నివేదిక ఎలా ఇస్తుందని నిర్మాణ సంస్థ ఎల్ అండ్ టీ సూటిగా ప్రశ్నించడంతో ఆ నివేదిక తప్పుల తడక అని తేలిపోయింది. నాడు అసెంబ్లీ ఎన్నికల వేళ గంటల వ్యవధిలో వచ్చిన ప్రాథమిక నివేదిక మొదలుకొని, ఏడాదిన్నర వరకు సాగదీసి ఇటీవల తుది నివేదిక వరకు .. అన్నింటా డొల్లతనమే కనిపిస్తున్నది' అని పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ బుధవారం 'ఎక్స్'లో పోస్టు పెట్టడం సర్వత్రా చర్చనీయాంశమైంది. ఆయన పోస్ట్ ఎంతో ధీమాతోనే పెట్టారా?, లేకపోతే పోస్ట్ ఉత్త మేకపోతు గాంభీర్యమే.. అని బీజేపీ, కాంగ్రెస్ నేతలు విమర్శించే అవకాశాలున్నాయి.

**- కిం కర్తవ్యం..?**

ఏదేమైనప్పటికీ గులాబీ పార్టీ గడ్డు పరిస్థితులను ఎదుర్కొంటున్నదన్నది.. నిజం. పార్టీ అధినేత కేసీఆర్ కు ఇది సంకట స్థితి. ఇలాంటి సందర్భంలో కేసీఆర్ ఎలా స్పందిస్తారు? పార్టీ ఎదుర్కొంటున్న సమస్యలను ఎలా పరిష్కరిస్తారనే ప్రశ్నలు గులాబీ శ్రేణులను వెంటాడుతున్నాయి. గతంలో పార్టీ మొదటి నుంచి కలిసి నడిచిన ఈటల రాజేందర్ ను కేసీఆర్ ఎంతో అవమానించి, కించపరిచి.. పార్టీ నుంచి బయటకు వెళ్లగొట్టారని యావత్ తెలంగాణ సమాజం భావించింది. మరి కవిత ఎపిసోడ్ లో ఆయన ఎలా స్పందిస్తారనే అంశంపై సర్వత్రా ఆసక్తి నెలకొన్నది. సొంత కూతురుపైన కేసీఆర్ కు ఎలాంటి పగ, ప్రతీకారాలు ఉండవని, ఆమెకు నచ్చజెప్పే ప్రయత్నమే చేస్తారని కొందరు భావిస్తుంటే, మరికొందరు ఆయన మరేదైనా ఎత్తుగడ తీసుకోవచ్చని భావిస్తున్నారు. ఇక కాళేశ్వరం కుంగుబాటు విచారణ, ఫార్మ్యాలా ఈరేసుకేసు కూడా కేసీఆర్ ను ఉక్కిరి బిక్కిరి చేస్తున్నాయి. వాటన్నింటిని కేసీఆర్ ఎలా పరిష్కరిస్తారనేది వేచి చూడాల్సిందే.

# పోలీసుల అదుపులో రెండు ఇసుక ట్రాక్టర్లు..?

అక్షర దర్బార్, మొగుళ్లపల్లి: అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న రెండు ఇసుక ట్రాక్టర్లను మొగుళ్ళ పల్లి పోలీసులు పట్టుకొని పోలీస్ స్టేషన్కు తరలించినట్లు తెలిసింది. మండలంలోని ఇస్సిపేట-మెట్టిపల్లి గ్రామాలకు చెందిన రెండు ట్రాక్టర్లను బుధవారం పోలీసులు పట్టుకున్నారు. స్థానిక ఎస్సై బి.అశోక్ ని వివరణ కోరగా.. వరికోలు గ్రామానికి చెందిన ఒక ట్రాక్టర్ అదుపులో ఉందని రెవెన్యూ అధికారుల సూచన మేరకు కేసు నమోదు చేస్తామని తెలిపారు. మరో రెండు ట్రాక్టర్ల గురించి ఎస్సైని ఆరా తీయగా పోలీసుల అదుపులో ఎలాంటి ట్రాక్టర్లు లేవని తెలిపారు.

# నిరుపేద మహిళకు సీతా రాంరెడ్డి ఆర్థిక సాయం

అక్షర దర్బార్,రేగొండ : మండల కేంద్రంలోని గడిపల్లి కి చెందిన నిరుపేద మహిళ కట్కూరి సరితకు డా ఏడునూతుల సీతా రాం రెడ్డి ఆర్థిక సహాయం చేశారు. గత రెండేళ్ల క్రితం సరిత భర్త మృతి చెందగా ఆమెకు ఇద్దరు కుమారులు ఉన్నారు. ఆమె ఆర్థిక పరిస్థితి తెలుసుకుని రేగొండ పాత్రికేయులు తిరుపతి రెడ్డి, రంగయ్యపల్లి వాస్తవ్యులు హైదారాబాద్ కి చెందిన డా సీతారాం రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా 10వేల రూపాయలు ఆర్థిక సాయం ఇవ్వడం జరిగింది. కాగా పాత్రికేయులు తిరుపత్తిరెడ్డి గురువారం సరిత ఇంటికీ వెళ్లి నగదును అందచేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రవీందర్ రెడ్డి, గ్రామస్తులు దొడ్ల రాజిరెడ్డిలు ఉన్నారు.

# హ్యూమన్ రైట్స్ జిల్లా జాయింట్ సెక్రటరీగా కుమారస్వామి

అక్షర దర్బార్,తొర్రూరు : హ్యూమన్ రైట్స్ మహబూబాబాద్ జిల్లా జాయింట్ సెక్రటరీగా మండలంలోని వెలికట్టే గ్రామానికి చెందిన బత్తుల కుమారస్వామి నియమితులయ్యారు. బుధవారం మండల కేంద్రంలోని విశ్రాంతి భవనంలో నేషనల్ హ్యూమన్ రైట్స్ అధ్యక్షుడు మంగళపల్లి హుస్సేన్ చేతుల మీదుగా కుమారస్వామి నియామకపత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా హుస్సేన్ మాట్లాడుతూ.. జిల్లాలోని అన్ని మండలాల కమిటీలను పూర్తి చేసి మానవ హక్కులపై అవగాహన సదస్సులు నిర్వహించాలని సూచించారు. కార్యక్రమంలో హ్యూమన్ రైట్స్ రాష్ట్ర జనరల్ సెక్రటరీ మాచర్ల శ్రీనివాస్ గౌడ్, జిల్లా సెక్రటరీ గొల్లపల్లి మహేష్, గార వీరస్వామి, డివిజన్ ప్రెసిడెంట్ రమేష్ పాల్గొన్నారు.

# నూతన దంపతులను ఆశీర్వదించిన సోద

అక్షర దర్బార్, పరకాల : పట్టణంలోని అంబేద్కర్ సెంటర్ రాజిపేట కాలనీకి చెందిన ఏకు నరేష్-రాణి, బండారి అంజలి - సందీప్ వివాహ వేడుకకు పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ సభ్యులు, మున్సిపల్ మాజీ చైర్మన్ సోదా రామకృష్ణ, మున్సిపల్ మాజీ కౌన్సిలర్స్ పసుల రమేష్, మార్క రఘుపతి గౌడ్, ఏకు రాజు, నాయకులు ఎల్లూరి శ్రీనివాస్, ఒంటేరు శరత్ బాబు, ఒంటేరు చక్రి, బొచ్చు రాజు తదితరులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.


Printed, Published & Owned by VEMULA RAJESHWER RAO, printed at VR PUBLICATIONS, H.NO 7-1-364/16/A, Sriram Nagar, padmakshi gutta colony, Hanamkonda, Pin 506001, Telangana State. Editor : VEMULA RAJESHWER RAO, email : akshardarbarnews@gmail.com, office No : 7680992278★ RNI NO. TELTEL/2022/81915